




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 19 జూన్ 2025

# మర్యాదపూర్వకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహాని కలిసిన నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

## - అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి
## : మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య, మర్యాదపూర్వకంగా మంత్రి ని బుధవారం సంగారెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంగారెడ్డి జిల్లాలో ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళికలను రూపొందించాలని మంత్రి, జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు నేస్తం, భూభారతి చట్టం అమలు, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, శిశు సంక్షేమ పథకాల అమలు కు కృషి చేయాలని మంత్రి, కలెక్టర్ కు సూచించారు సామాన్యులకు ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేలా కృషి చేయాలని మంత్రి సూచించారు.

## సూర్య స్పందింపజేసిన కథనం విస్తరణకు శ్రీకారం!

✦ సంగారెడ్డి బైపాస్ రోడ్డుకు ఊపిరిపీల్చిన "సూర్య" వార్త

✦ 10 వేల మందికి ఊరట - నాలుగు వార్డులకు ఉపశమనం




సూర్య
15 Jun 2025 - Page 4
సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణకు బ్రేక్...?

మిగతా 8లో

## తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్లు...

● ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు!
● సంగారెడ్డి మున్సిపల్ అధికారులపై సీడీఎం ఎ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎం.శ్రీధర్




మిగతా 5లో

## పత్రికా వర్గాల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

✦ పత్రిక వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి
✦ సీసీ రోడ్లు, యూజిడి పనులకు శంకుస్థాపనలు..
: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మిగతా 5లో

# రామాయంపేట గురుకులంలో ఆయుర్వేద వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం జరుగుతున్న యోగ కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేటలోని బాలికల గురుకులంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. పలు ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు పరీక్షలు చేసిన వైద్యులు రాణి శర్మ, భవానీ విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఫార్మసిస్ట్ శ్రీనివాస్, రేఖ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ అండ్ చెక్కు పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పడమటిదేవరాజు 24వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడంతో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్,కాకి రాజయ్య,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుమల్లేశం,మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, బొమ్మన శ్రీనివాస్,బిక్షపతి, గుండా ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

# దళితుడి పై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

## : డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం బచ్చురాజ్ పల్లి కి చెందిన దళితుడైన గాజుల పల్లి స్వామి తన భూమిలో ట్రాకర్ తో దున్నుతుండగా అడ్డగించి దాడికి పాల్పడిన తిప్పనగుళ్ళ కు చెందిన నిందితుడైన సహదేవ్ ను వెంటనే అరెస్టు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు మెదక్ జల్లా నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లి లో దాడికి గురైన బాధితుడు స్వామిని పరామర్శించి వివరాలను డిబిఎఫ్ బృందం తెలుసుకుంది. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గ్రామం లోని సర్వే నెంబర్ 163,164 లోని 3.30 ఎకరాల భూమి ని తిప్పనగుళ్ళ గ్రామానికి చెందిన బిసి లైన గౌరి రాజయ్య,గౌరి బుచ్చమ్మ ల వద్ద గత 40 సంవత్స రాల కింద భూమిని కొనుగోలు చెశారన్నారు. నాటి నుండి భూమి ని దళితులు సాగు చేసుకుంటు జివిస్తున్నారు. దళితులకు ప్రభుత్వం సైతం పట్టా కూడా జారి చెసిందన్నారు. గత సంవత్సరం నుండి సహదేవ్ అడ్డుకుంటు బెదిరింపులకు పాల్పడుతు దాడి కి గురి చేస్తున్నాడని అన్నారు. బాధితుల పిర్యాదు మేరకు పోలీసులకు పిర్యాదు గా ఒక రోజు తర్వాత ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసు పైన తూప్రాన్ డిఎస్పి విచారణ చేసినందున ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేసి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,గిరిజన నాయకుడు వినోద్, బాధితుడు స్వామి, బాబు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా ఆరు మినీ ట్యాంకులకు భూమి పూజ చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో మినీ ట్యాంకులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మినీ ట్యాంకులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు,వై వెంకటేశం, గరుగుల శ్రీనివాస్, పర్ష గౌడ్, బాగులు, తిరుపతి,నాగరాజు,లక్ష్మణ్, అశోక్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడ లో నోట్ బుక్ లపంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలో చల్మెడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి సాంగని యాదగిరి విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని విద్యార్థులందరూ కూడా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు. పాఠశాలకు చెందిన దేశపతి మోహన్ శర్మ 100 మంది విద్యార్థులకు 400పైగా నోటు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉపాధ్యాయులు నవీన్ రత్నాకర్,మమత, జ్యోతిలక్ష్మి ,మమత, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల పరిధిలో లకుడారం గ్రామానికి చెందిన చీరబోయిన ప్రదీప్ తండ్రి మల్లేశం గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడ్ని కోల్పోయిందని బాధాకరమని అన్నారు. అయన వెంట ఎంపిటిసిల ఫోరం మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్,అంబటి భాను గౌడ్, అహ్మద్,స్వామి,కనకరాజు, నరేష్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన టంకరి భారతి,కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నిజాంపేట మండల గ్రామ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ అధ్యక్షుడు కొమ్మటబాబు, గరుగుల శ్రీనివాస్,శ్రీధర్ బ్యాగరి చంద్రం,టంకరి లక్ష్మణ్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం ఎస్ఐ రాజేష్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన కల్పించారు. మండలంలోని గ్రామ ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా,తెలియని నెంబర్ నుండి ఫోన్ వస్తే ఓటీపీ చెప్పమని అడిగితే స్పందించవద్దన్నారు. ఎలాంటి APK ఫైల్స్ ఓపెన్ చేయవద్దని అలాగే యువత చెడు వ్యసనాలకు గురి కావద్దని అవగాహన కల్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికై స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైనటువంటి లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టామన్నారు. త్వరతగతిన పూర్తి చేయాలని సదర్ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి కవిత, మహేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రంగ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన ఏ ఈ



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్కాపూర్ చింతల ఎక్స్ రోడ్ గాంధీనగర్ , టీచర్ కాలనీలలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కొండాపూర్ ఏఈ సిద్ది రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ ఉపయోగకర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించి వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. విద్యుత్ను పొదుపుగా సద్వినియోగం చేసుకొని సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్ ఉత్పత్తికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందితోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## 55 వ సారి రాజశేఖర్ రెడ్డి రక్తదానం...
# సర్టిఫికెట్ అందజేసిన గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రాణదాతలని, రక్తదానం, ప్రాణదానముతో సమానం అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ "జూన్-14 శనివారం నాడు అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవము" సందర్భంగా హైదరాబాద్ లోని రాజ్ భవన్, సంస్కృతి హాల్ లో జరిగిన





మెగా రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదాతలను ఉద్దేశించి మాట్లాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డా॥ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ పక్షాన పాల్గొని 55 వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా సర్టిఫికెట్ ను అందిస్తూ అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరం లో రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ చైర్మన్ ఐఏఎస్ అధికారి దానకిషోర్, రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు, రాష్ట్ర కోశాధికారి ఒంటెరి శ్రీనివాస్ రెడ్డి, రాజభవన్ అధికారులు, ఇతర జిల్లాలనుండి రెడ్ క్రాస్ చైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం అంకేనపల్లి గ్రామానికి చెందిన మల్లవోల్ల నర్సింలు ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మరణించడం తో అతని భార్య మల్లవోల్ల లక్ష్మి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన చెక్కు ను బీజేపీ సదాశివపేట మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య ద్వారా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, జగన్నాథ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి భరత్ గ్రామస్తులు మన్నే చంద్రయ్య, పోతిరెడ్డిపల్లి రాజు, ఈడిగి నాగరాజు, మల్లవోల్ల గోపాల్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ గ్రామాల వైపు పరిశ్రమల అడుగు

## పరిశ్రమలతో గ్రామాల శాశ్వత అభివృద్ధి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





గుమ్మడిదల మేజర్ న్యూస్: పరిశ్రమలు గ్రామాల్లో ఏర్పాటు అయితే స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయి, ప్రభుత్వంతోపాటు పరిశ్రమల-యాజమాన్యాలు సేవా కార్యక్రమంలో అందరూ భాగ్యస్వాములు కావాలి,మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని- హనార్ ల్యాబ్స్ పరిశ్రమ సౌజన్యంతో 15.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు యూజీడీలను ఆయన ప్రారంభించారు. అన్నారం గ్రామంలో మోల్టెక్ వర్షం సౌజన్యంతో ఒక కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఆయన ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించారు.
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా గ్రామాల్లో స్కూలు హాస్పిటల్ - లు వివిధ రకాలుగా గ్రామం అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమల వల్ల పేదరికం తగ్గి గ్రామాలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారుతాయి, పురాతన భవనాల స్థానంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో నూతన భవనాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని ఆయన ఆర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులను నడపాలి
## : ఎమ్మెల్యే ఆదేశాలతో డిఎం ను కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు





కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం నుంచి మల్లేపల్లి చర్ల గోప్లారం తెర్పోల్ మీదుగా హరిదాస్ పూర్ వరకు మల్లేపల్లి వయ గుంతపల్లి గొల్లపల్లి మునిదేవులపల్లి మైతాఫ్ ఖాన్ గూడెం వరకు సంగారెడ్డి డిపో నుంచి ఆర్టీసీ బస్సును ఉదయం మరియు సాయంత్రం నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను మండల బి ఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు కాలేజీకి వెళ్లే విద్యార్థుల కోసం మండల పరిధిలోని అన్ని గ్రామాల మీదుగా ఉదయం సాయంత్రం ఆర్టీసీ బస్సులను నడపాలని ఎమ్మెల్యే లె టర్ తో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగేష్ ముదిరాజ్. శ్రీధర్ రెడ్డి. మోహన్. శేఖర్ పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల జోలికి పోవద్దు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మత్తుపదార్థాల జోలికి వెళ్లవద్దని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు మత్తుపదార్థాల రవాణా, గంజాయి సేవించడం, సైబర్నేరాలు, మద్యంసేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, రాంగ్లూట్లో ప్రయాణం, పరిమితికి మించి వాహనదారులను ఎక్కించుకోవడం, బ్యాంకుల ద్వారా ఫోన్లు చేస్తున్నామని నమ్మించి ఓటీపిలు చెప్పమనడం. ఏటియం సెంటర్ల వద్ద విత్అ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు
## శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. బుధవారం 17వ రోజు తడి పొడి చెత్త, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై జనాలకు కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అవగాహన కల్పించారు. వెజిటేబుల్ మార్కెట్లో వ్యాపారుల వద్ద నుంచి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని ఇకపై మున్సిపల్ నుంచి ఇచ్చే ప్లాస్టిక్ రహిత కవర్లను వాడాలని స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# పత్రికా వర్గాల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

✦ పత్రిక వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి ✦ సీసీ రోడ్లు, యూజిడి పనులకు శంకుస్థాపనలు..
: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : అభివృద్ధి పనుల పురోగతిని మానిటర్ చేయడం కోసం , రోడ్లు ,డ్రైనేజీ ,స్ట్రీట్ లైట్లు, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే సంపూర్ణ సహకారం- అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల పోచారం గ్రామ పంచాయతీ తెల్లాపూర్ మున్సిపల్ లో - విలీనం కావడంతో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం, రెండు సంవత్సరాల క్రితం మాట ఇచ్చి వందమంది జర్నలిస్టులకు - ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది,అని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు 60 లక్షల రూపాయల సొంత నిధులతో ఆరోగ్య భీమాను సైతం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, బండి శంకర్, జంగారెడ్డి ,అంతిరెడ్డి ,రామచందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జహీర్ పటేల్ జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వార్ గ్రామానికి చెందిన జహీర్ పటేల్ గారి జన్మదిన వేడుకలు రాయికోడ్ చౌరస్తా వద్ద మండల పలువురు నాయకులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి తినిపించి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆశీర్వదించారు ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, ఎంపిటిసి పండరి, సంగన్న, దయానంద్, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# శ్రీ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

## : అతిథిగా తెలంగాణ శాసన మండలి మాజీ ప్రొటెం చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రామచంద్రపురంలో ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల మంజూరు చేయించానని, అనంతరం తన సొంత నిధులతో కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేశానని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా 'గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల'లో నాణ్యమైన విద్య బోధించబడుతోందని చెప్పారు.

అలాగే శ్రీ బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో అతిథి





గృహాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించామని వివరించారు. భూపాల్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి, తన జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం సానుభూతి మరియు సహకారాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, గుమ్మడిదల మండలం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని ఇందుకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.జిన్నారం మండలం వావిలాల గ్రామంలో 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత దశాబ్ది కాలంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు వచ్చాయని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే. అన్ని రకాల వసతులతో విద్యను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంలో రాణించే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్, సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారికి వారి చాంబర్ లో బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి అభినందలు తెలియజేశారు.

# సూర్య స్పందింపజేసిన కథనం విస్తరణకు శ్రీకారం!

✦ సంగారెడ్డి బైపాస్ రోడ్డుకు ఊపిరిపీల్చిన "సూర్య" వార్త ✦ 10 వేల మందికి ఊరట - నాలుగు వార్డులకు ఉపశమనం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులు పలు కారకాల వల్ల నెలలుగా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో "సూర్య" ప్రచురించిన "బైపాస్ రోడ్డు విస్తరణ బ్రేక్..!" కథనం అధికారులను జాగృతం చేసింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు కటింగ్ పనులు ప్రారంభించారు. దీంతో విస్తరణ పనులకు నూతన ప్రాణం పోసినట్లైంది.

ఈ మార్గంలో 33వ వార్డు, పరిసర ప్రాంతాల నాలుగు వార్డులకు చెందిన దాదాపు 10 వేల మంది ప్రజలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో పురాతన రోడ్డు ధ్వంసమై గలతలు ఏర్పడటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో "సూర్య" వారధిగా మారింది.

**నాయకుల తపన – ప్రజల విజయం**

ఈ సమస్యను 33వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగరాజు గారు స్వయంగా టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,


సూర్య
15 Jun 2025 - Page 4

సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణకు బ్రేక్...?

రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దాంతో అధికారులు స్పందించి వెంటనే కటింగ్ పనులు మొదలుపెట్టారు.

**కాలనీవాసుల సంతృప్తి**

"ఇన్ని రోజులు ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోయింది. ఇప్పుడు 'సూర్య' కథనంతో రోడ్డు పనులు మొదలయ్యాయి. ఇది నిజంగా మాకు ఊరట," అని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వికసిత్ భారత్ కు మోదీ ప్రభుత్వం అంకితం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం బుధవారం చిన్న గణపురం లోని అంకుశం గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ మరియు మండల ప్రభారి చంద్రం గౌడ్ ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత దేశంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను వివరించడం జరిగింది ఆయుష్మాన్ భారత్ జాతీయ రహదారుల నిర్మాణం భారతదేశంలో జరుగుతున్న ఉగ్రదారులకు ప్రతిస్పందనగా ఆపరేషన్ సింధూర్ మరియు సర్జికల్ సస్ట్రైక్ అలాగే వ్యవసాయదారులకి ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని అలాగే మద్దతు ధరలను పెంచిన విధానాన్ని తీసుకో ఎవరి ప్రమాణం లేకుండా ప్రధానమంత్రి కిసాన్ సంబంధించిన డైరెక్టుగా రైతులకు వేయడం, బేటి బచావో బేటి పడావో విధానాన్ని అమల్పర్సు లింగ నిష్పత్తిని పెంచడం అలాగే భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థని నాలుగో స్థానానికి ప్రపంచంలో తీసుకురావడం కేవలం నరేంద్ర మోడీ గారి నాయకత్వం వల్ల సాధ్యమైందని వివరించడం జరిగింది ఈ సంకల్పాన్ని కొల్చారం మండలం ప్రతి బూతులోకి ప్రజలకు వివరించాలని భూత దశలను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు



అ దుర్గయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్ , మండల ప్రబారి చందనం గౌడ్ , జిల్లా 11 సంవత్సరాల పరిపాలన కన్వీనర్ రాముల నాయక్ గారు, జిల్లా సీనియర్ నాయకులు నారాయణరెడ్డి , రామ్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి గిరి , రవి గారు మరియు మండల ఉపాధ్యక్షులు వెంకట్ గారు, గౌడ్ , గిరిజన మోర్చా అధ్యక్షులు కేతావత్ పూల్ సింగ్ , మండల సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ మరియు వివిధ మోర్చా నాయకులు మండల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఆగం చేసిన రేవంత్ సర్కార్

## మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్



జిన్నారం మేజర్ న్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా రైతులను నమ్మించి మోసం చేసిందని జిన్నారం మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ మండిపడ్డారు. బుధవారం ఆయన జిన్నారంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని దూషించారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఇప్పుడు నట్టేట ముంచిందని విమర్శించారు. మండలంలో వ్యవసాయంపైనే ఆధారపడిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రైతుఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# ఘనంగా నిర్వహించిన జహీర్ పటేల్ జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వర్ గ్రామనికి చెందిన జహీర్ పటేల్ జన్మదిన వేడుకలు జంప్గి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ తన చిన్ననాటి మిత్రుడు జహీర్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జహీర్ కులమతలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మండలంలో ఏ చిన్న కార్యక్రమం వున్నా పది మందితో మంచి మనసు తో అందరితో చిరున్నవుతో పలకరింపు అయనకు వాలా కుటుంబానికి ఒక మంచి పేరు వాలా నాన్న బాటలో చిన్నప్పటి నుండి ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉండటం ఆపదలో వున్నవారికి సహాయం చేయటం లో వెనుకడుగు వేయకుంట సహాయం చేయటంలో చాలామంచిమనసున్న జహీర్ కు ఆదేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల చల్లగా చూడాలని అక్షింతలతో ఆశీర్వదించి శాలువాతో సన్మానించి ఘనంగాజన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈయొక్క కార్యక్రమంలో జంప్గి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్,ఆధ్వర్యంలో రాయికోడ్ నడిమిదొడ్డి రాజు, నాగ్వర్ అనిల్,ముదిరాజ్ నాగ్వర్ తాజా మాజీ సర్పంచ్ కళావతి పాండు, ముదిరాజ్, నాగ్వర్ మాచ్కురికృష్ణ,మైబాత్పూర్ మైజోద్దీన్ షాపురం కృష్ణ ముదిరాజ్, నాగ్వర్ రాగపురం నర్సింలు, మచ్కురి శంకర్ తదితరులు పాల్గొని దీవించారు

## ఇందిరమ్మ గృహాల భూమి పూజ కార్యక్రమం

## : నాగుల గారి మల్లేష్ గౌడ్



కొల్చారం మేజర్ న్యూఃస: మెదక్ జిల్లా కొల్చారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం 11 గంటలకి కొల్చారం మండలంలోని కొంగోడు జలాల్పూర్ కొల్చారం వరిగుంతం చిన్నగన్పూర్ సంగయ్యపేట్ గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మండ్ల లబ్ధిదారుల నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గ ముఖ్యఅతిథిగా వచ్చి భూమి పూజ చేసి ఇట్టి కార్యక్రమానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా గ్రంథాల సమస్త చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి రాష్ట్ర నాయకులు సోమన్న రవీందర్ రెడ్డి రానున్నారు మరియు అలాగే నర్సాపూర్ తాలూకా నాయకులు కొల్చారం మండలంలోని మండల కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలుపంచుకుని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలపడం జరిగింది.

# పలు గ్రామాలలో రేవన్యూ సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజా కార్యక్రమం

## - పాల్గొన్న టీజీఐఐ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం నందికంది, వెల్టూర్ గ్రామాల్లో బుధవారం నాడు రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరు అయి ప్రజల భూ సమస్యలు అడిగి తెలుసుకోగా, ధరణి వచ్చినప్పటినుండి ఈ సమస్యలు మీసేవ సెంటర్లకు వెళ్లి డబ్బులు చెల్లించి ఎన్నోసార్లు అప్లికేషన్లు పెట్టుకున్న సమస్యలు పరిష్కారం కాలేవని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మార్వో కార్యాలయం ఆఫీసర్లు ఈ సమస్యను పరిష్కరించే ఆప్షన్లు మా వద్ద లేవని చెప్పారన్నారు. అయితే ఈ ప్రజా ప్రభుత్వంలో మీరు కార్యాలయాల వద్దకు, మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లకుండా ఎలాంటి రుసుము చెల్లించకుండా కార్యాలయ సిబ్బంది మీ చెంతకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతున్నందున రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, నాయబ్ తహసిల్దార్, ఆర్ఐ, మిగతా రెవెన్యూ సిబ్బంది, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మగ్గం పటేల్, చింటూ గౌడ్, ప్రభు, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం పెట్టుకున్నారని దాడి





పటాన్ చెరు మేజర్ న్యూస్....అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఇరువురిని బంధించి దాడి చేసిన సంఘటన బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలిమెల గ్రామంలో చోటుచేసుకుంది. బీడీఎల్ సిఐ స్వామి గౌడ్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన అరుణ రామచంద్రపురం మండలం వెలిమెల గ్రామానికి చెందిన యాదయ్యతో వివాహం జరిగింది. కొంతకాలంగా భార్య భర్తలు ఇరువురి మధ్య గొడవలు రావడంతో అరుణ పుట్టిల్లు రుద్రారం గ్రామంలోనే ఉంటుంది. ఈ నేపథ్యంలో రుద్రారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ తో అరుణకు అక్రమ సంబంధం ఏర్పడటంతో శ్రీనివాస్ భార్య వెలిమెల గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ తో పాటు అతని పిల్లలను ఇబ్బందులకు గురి చేయడంతో వారు పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటంతో అక్కడ కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ నేపథ్యంలో వెలమల గ్రామానికి చెందిన అశోక్,వినయ్, రజిని తదితరులు బుధవారం తెల్లవారుజామున శ్రీనివాస్, అరుణలను వెలిమెల గ్రామానికి తీసుకెళ్లి గుడిలో బంధించి వారిపై తీవ్రంగా దాడి చేశారు. సమాచారం అందుకున్న బీడీఎల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని విడిపించి పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తలు పాటించాలి

## :ఏఎస్ఐ సుధాకర్

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం సైబర్ నేరాల పట్ల అవగాహన సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏఎస్ఐ సుధాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ ఓటిపిల గురించి వివరంగా అవగాహన కల్పించారు.

కొల్చారం గ్రామంలో సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు ఎరుపాటు చేసి సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఓటీపీ చెప్పకూడదని తెలియని వక్తుల నుండి వచ్చే లింక్ ఓపెన్ చేయరాదు అని కొల్చారం గ్రామా ప్రజలకు వివరించడం జరిగింది . ఏదైనా సైబర్ నేరం జరిగితే 1930 కి కాల్ చేయాలనీ చెప్పడం జరిగింది .ఈ సదస్సు లో కొల్చారం పోలీస్ స్టేషన్ సిబంది కానిస్టేబుళ్లు పాల్గొనడం జరిగింది.



# దామరచెరువు గ్రామంలో యోగ ప్రోటోకాల్ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం

రామాయంపేట. మేజర్ న్యూస్ : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ పై అవగాహన మరియు శిక్షణ నిర్వహించారు. సాధారణ యోగ ప్రోటోకాల్ లోని అంశాలపై వివరించి, ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# అంతారామమయం...అంటున్న శ్రీరామ భక్తుడు శ్రీకాంత్

**- రామకోటి రాసిన మంగళ్పర్తి శ్రీకాంత్ - కౌడిపల్లి శ్రీ అభయ రామాలయంలో ప్రత్యేక పూజలు**
**- రామకోటి పుస్తకాన్ని సమర్పించడానికి భద్రాచలం బయలుదేరిన భక్తుడు**



కౌడిపల్లి మేజర్ న్యూస్: రామకోటి రాయడం అంటే శ్రీరామ నామాన్ని, అంటే "శ్రీ రామ" లేదా "శ్రీ రామ జయ రామ జయజయ రామ" వంటి వాటిని కోటి సార్లు రాయడం. ఇది ఒక రకమైన భక్తి కృత్యంగా భావిం చబడుతుంది. దీనిని తెలుగులో "రామకోటి" అంటారనీ కౌడిపల్లి మండల కేంద్రానికి చెందిన మంగల్పర్తి శ్రీకాంత్ అంటున్నాడు. అదే బాటలో నడుస్తూ గత ఏడాది 22 జనవరి 2024 నుండి రామ కోటినీ వ్రాయడం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇదే రోజు ప్రారంభించడానికి బలమైన కారణం ఉందని అయోధ్యలో శ్రీ రాముని మందిరం ప్రారంభించడం జరిగింది. ఆనాటి నుండి నామనస్సు శ్రీ రామకోటి రాయలనిపించిందని శ్రీకాంత్ అన్నారు. ప్రతీ మనిషికి ఒక ఘట్టం ఉ ంటుందని అది నాకు శ్రీ రాముడే కల్పించాడనే భావిస్తూ శ్రీ రామకోటి రాయడం జరిగిందని అన్నారు. రామకోటి పూర్తి చేయడానికి మొత్తం పద్దెనిమిది నెలలు పట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాడు కౌడిపల్లి లోగల శ్రీ అభయ రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భద్రాచలం వెళ్లి అక్కడ తను వ్రాసిన రామకోటి పుస్తకాన్ని శ్రీ రాముని కి సమర్పిస్తామని శ్రీకాంత్ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

## - చనిపోయిన నిరుపేద కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం

మేజర్ న్యూస్, నంగునూరు:చనిపోయిన నిరుపేద కుటుంబానికి గ్రామస్తులంతా అండగా నిలిచారు. తలా కొంత పోగేసి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామస్తుల సాయం నిరుపేద కుటుంబానికి భరోసానిచ్చింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో బుధవారం మరణించారు. దీంతో గ్రామస్థులు చందాలు వేసుకుని రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గ్రామస్థులు తోచినంత ఆర్థిక సహాయం అందించడంతో జమ అయిన డబ్బుల నుంచి రూ. 35,000 ల నగదును, ఒక క్వింటాలు బియ్యాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందించారు.

**హరీశ్ రావు రూ. 5 వేల ఆర్థిక సాయం**

మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న హరీశ్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. 5



వేలు పంపించారు. ఈ డబ్బులను బుధవారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో పేర్న రాజు కుటుంబ సభ్యులకు అందించారు.

# తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్లు...

**- ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు! - సంగారెడ్డి మున్సిపల్ అధికారులపై సీడీఎం ఎ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎం.శ్రీధర్**





సంగారెడ్డి, జూన్ 18:మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాల వేటకు గురవుతున్నాయి. ఇండ్లు లేని స్థలాలకు ఇంటి నెంబర్లు జారీ చేస్తూ, అనుమతులు మంజూరు చేస్తూ, రెవిన్యూ మరియు టౌన్ ప్లానింగ్ శాఖలు అసలు దిశను మరిచినట్లు తలుస్తోంది. ఈ అంశంపై ఘాటు స్థాయిలో స్పందించిన సామాజిక కార్యకర్త ఎం.శ్రీధర్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ (సీడీఎం ఎ) కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.
సంగారెడ్డి పట్టణంలోని సర్వే నంబర్ 374లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తప్పుడు పత్రాలు తయారు చేసుకుని, మున్సిపల్ కార్యాలయాన్ని మోసపూరితంగా ఆక్రమించి, ఇండ్లు లేని భూములకూ ఇంటి నెంబర్లు మరియు నిర్మాణ అనుమతులు పొందారని ఆరోపించారు. ఇందుకు మద్దతుగా రెవిన్యూ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు కనీస స్థాయిలో సైట్‌ను పరిశీలించకుండా అనుమతులు జారీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ విధమైన చర్యల వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతికి పోతున్నాయి. ఇది ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా, పరిపాలనా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసే చర్యగా శ్రీధర్ మండిపడ్డారు.
తప్పుడు పత్రాల ఆధారంగా ఇచ్చిన ఇంటి నెంబర్లు, మంజూరైన అనుమతులపై సమగ్ర విచారణ జరిపి, తప్పుదారి పట్టిన అధికారులపై ప్రశాంతంగా కాకుండా, కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వ భూములపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే నిర్మాణాలను నిలిపివేయాలని కోరారు.
శ్రీధర్ ఫిర్యాదు చేసిన ఈ అంశంపై సీడీఎం ఎ కార్యాలయం స్పందించే విధానాన్ని నగర ప్రజలు ఆతృతగా గమనిస్తున్నారు. అధికార యంత్రాంగం నిజమైన న్యాయం కోసం పనిచేస్తుందా లేక అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా పనిచేస్తున్నారని ప్రజల ఆగ్రహం

# ఆరుట్లలో భూ భారతి సదస్సు తనిఖీ చేసిన ఆర్డీవో

**: భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవాలి: ఆర్డీవో రవీందర్ రెడ్డి**



కంది మేజర్ న్యూస్ : కంది మండలంలో భూభారతి సదస్సుల చివరి రోజు బుధవారం ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సును రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూభారతి సదస్సుల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో కంది తహసీల్దార్ రవికుమార్, పంచాయితీ కార్యదర్శి, ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ అంగన్ వాడీ కేంద్రంలో గుడ్డు బిర్యానీ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ప్రస్తుతం అందిస్తున్న ఆహార పదార్థాలను మరింత రుచికరమైన విధంగా వంటకాలు మార్చేందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యాని మండలంలోని అల్లాపూర్ అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం నాడు గుడ్డు బిర్యానీ ప్రారంభించి చిన్నారులకు మరియు గర్భిణీ స్త్రీలకు రుచికరంగా చేసి వారికి తినిపించడం జరిగిందని అంగన్వాడి టీచర్ మంజుల తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అంగన్వాడి చిన్నారులకు వారానికి ఒకటి రెండు సరైన పిల్లలకు రుచి కోసం ఎగ్ బిర్యానీ పెట్టాలన్న నిర్ణయించింది అందుకని ఇవాళ నుండి అంగన్వాడి కేంద్రం లో ప్రారంభించి రుచికరమైన ఎగ్ బిర్యానీ చేసి చిన్నారులకు తినిపించడం జరిగిందని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మంజుల, ఆయమ్మ, కమలమ్మ , మరియు చిన్నారులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బ్యాగ్స్ పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని కర్చల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో విద్యార్థులకు బుధవారం నాడు స్పోర్ట్స్ యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్, ఐడి కార్డ్స్ అందించడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - కర్చల్ మండలం, రాయికోడ్, జిల్లా సంగారెడ్డి విద్యార్థులందరికి స్పోర్ట్స్ యూనిఫామ్స్ డాక్టర్ పి, అబినందన్ రెడ్డి అందించారు అలాగే పాఠశాల విద్యార్థులందరికి స్కూల్ బ్యాగ్స్ శ్రీ యం. రాజు, యం.సందీప్, పి.ప్రభాకర్, ఎ.సుభాష్, యన్. ప్రభాకర్ మరియు కె.విష్ణుగౌడ్ గార్లు అందించారు హైమద్ గారు ఐడి కార్డ్స్ అందించారు ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల విద్యాధికారి మణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పంచాయితి కార్యదర్శి మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి, బద్రి ప్రసాద్ ,గ్రామ పెద్దలు విద్యార్థులు ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.